# పరిశుద్ధమైన దేవాలయం

# (2:19–22)

సింహ రాజు కథ లక్షలాది మనుష్యుల హృదయాలను ఆకట్టుకుంది. తన పరిధికి రాజుగా కానైయున్న సింబా అనే సింహపు పిల్లను గూర్చి చెప్పబడిన కథ అది. ఒక సమయంలో, ఈలాటి మూలం ప్రథమ సూత్రంనుండి బయటికి వచ్చినట్టు సింబా తనకు తానే కనుగొంటుంది. పరిపక్వానికి రాని ఆ సింహపు పిల్ల తన యింటిని, తాను బాగుగా ఎరిగిన పరిసరాలను విడిచి, క్రొత్త స్థలంలో నివసించడానికి వెళ్లుతుంది. రాజుగా ఉంటానికి అది జన్మించిన మాట వాస్తవమైనా, ఆ స్థలంలో అది రాజులా మసలుకోనే లేదు. తన అంతస్థుకును, హోదాకును బహు తక్కువ స్థాయిలో అది జీవించింది.

క్రైస్తవులు ఆ సింబాలా ఉంచవచ్చు. క్రైస్తవునిలోనుండి మూల పదార్థాన్ని లేక పరిసరాన్ని తొలిగించి, మరణంలోనుండి జీవములోనికి వచ్చిన ప్రజలు ఎలా ప్రవర్తించాలో అలా ప్రవర్తించడం మానివేస్తాం. దేవుని నూతన జాతి ప్రజలం అనే మన అసలైన గుర్తింపును మనం మరచిపోతాం – లేక మరచిపోగలం.

తాను ఏమి కావడానికి ముందుగా తీర్మానించబడిందో, దానికి సంబంధించిన క్షణిక దర్శనం మరోసారి తనకు కలిగేవరకు, సింబా అనే సింహపు రాజు తన తెలివికి వచ్చి మార్చుకోలేదు. మన విషయంలో కూడా అదే సత్యమైయుంటుంది. మన జీవితాల్లో దేవుడు ఏమి జరిగించాడో, మన గతి ఏమైయుండాలని ఆయన ఉద్దేశించాడో దానిని మనం తిలకించేలా (చూచేలా) మనం తిరిగి వెనుకకు తేబడాలి.

ఎఫెసీ. 2లోని తరువాత భాగంలో, ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు దాన్ని చేస్తున్నాడు. క్రైస్తవుల జీవితంలో దేవుని కృపా ప్రభావం యొక్క క్షణిక దర్శనాన్ని యిస్తూ, తన ప్రజలు ఎలా ఉండాలో దానిని పౌలు సూచించాడు.

మన జీవితాల్లో దేవుని కృప యొక్క ప్రభావాన్ని గూర్చిన సత్యాన్ని 2:11–18లో పౌలు తెలియజేశాడు. మానవత్వంలోని ఒక క్రొత్త జాతిగా దేవుని కృప మనలను చేసింది. మునుపటికంటె యిప్పుడు కొంచెం వ్యత్యాసమైన మనుష్యులంగా మనలను మనం చూచుకోవాలని కాదు గాని, "క్రీస్తు రక్తమువలన" సంపూర్ణంగా వేరైన ప్రజల సమాజంగా ఉండాలని దేవుడు మనలను ఉద్దేశించాడు (2:13).

2:19–22లో, పౌలు చిత్రాన్ని మార్చాడు: దేవుని కృప మనలను పరిశుద్ధమైన దేవాలయంగా చేసింది. నీ జీవితము ఎల్లప్పుడు దానిని చూపించకపోవచ్చు. నాది నిశ్చయంగా చూపదు. సింబావలె మనం కొన్నిసార్లు మన సంబంధాలను పోగొట్టుకొని దేవుని పరిశుద్ధతతో కలవని సంగతులతో వృథా ప్రసంగము చేయవచ్చు. సింబా రాజుగా

ఉండడానికి జన్మించినట్టు తాను జీవించడానికి ముందు, సింబా చూడవలసియుంటుంది. దేవుని ఘనపరచే పరిశుద్ధ జీవితాలు జీవించేలా సహాయపడడానికి పౌలు మాటలు ఉద్దేశింపబడ్డాయి:

> కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు (2:19–22).

ఈ లేఖన భాగంలో కేంద్రీకృతమైన సత్యమిది: దేవుడు తానే నివసించు పరిశుద్ధమైన దేవాలయంగా ఉండునట్టు దేవుడు క్రైస్తవులను ముందుగా నిర్ణయించాడు.

క్రైస్తవుడిగా, నిన్ను గూర్చి నీవు దీనిని అర్థం చేసుకోవలసిన అవసరముంది. తన కొరకు దేవుడు నిర్మించుకునే మహా గొప్ప దేవాలయంలో నీవు భాగమైయున్న ఈ లేఖన భాగంవైపు మనం చూస్తుండగా, మనలను ఏమైయుండాలని దేవుడు భావించాడో అదే విషయాన్ని మనం వీక్షిస్తున్నాం లేక చూస్తున్నాం.

## పునాది

పునాదితో ఆరంభించి, ఈ పరిశుద్ధమైన దేవాలయాన్ని గూర్చిన మూడు ముఖ్యాంశాలను పౌలు ప్రస్తావించాడు. నీవు నేను భాగమైయున్న ఈ పరిశుద్ధ దేవాలయం యొక్క పునాది "అపొస్తలులును, ప్రవక్తలును" వేసినదైయుంది. ఇంతకు వేసింది – పౌలు, పేతురు, యోహాను మొదలైన వ్యక్తులే. అయినా వారు ఎక్కువగా పౌలు మనస్సుల్లో ఉన్నట్టు లేదు – కాని ఈ పరిశుద్ధ దేవాలయపు పునాదిని స్థిరపరచడం కొరకు వారేమి చేశారనేది ప్రధానంగా ఉంది. వారు ఏమి చేశారు? దేవుని యొక్క సత్యాన్ని ప్రజలకు వారు అధికారపూర్వకంగా బయలుపరచారు.

మొదటి శతాబ్దంలో, మన విశ్వాసానికి సంబంధించిన పునాది సత్యాలను దేవుడు "అపొస్తలులకును ప్రవక్తలకును" బయలుపరచాడు. ఈ సత్యాలు క్రొత్త నిబంధనలో మనకొరకు భద్రం చేసియుంచాడు. మన జీవితాలకు నిశ్చయమైన ఒకే పునాది క్రొత్త నిబంధనలో కన్పించే సత్యాలే (2 తిమోతి 3:16, 17).

ఏ యితర మాటలు మనలను నిత్య జీవానికి నడిపించవు. ఏ యితర మాటలు మనలను రక్షించలేవు. ఏ యితర మాటలు దేవుని మార్గాన్ని చూపించడానికి లేవు. దేవునికి పరిశుద్ధమైన దేవాలయంగా రూపొందజేయడానికి ఏ యితర మాటలకు సామర్థ్యం లేదు.

జాన్ గ్రిస్‌హాం *The Firm, The Client* అనే బహు అధికంగా అమ్ముడుపోయే నవలలను వ్రాశాడు. అతని రచనలు లెక్కలేనంత మందిని ఆనందింపజేస్తాయి. ఎవనికిని నిత్య జీవాన్ని ప్రసాదించే మాటలు అందులో లేవు. వన్నెకెక్కిన పాటలు నిత్యజీవపు

మార్గాన్ని మనకు చూపలేవు. మానవ సాహిత్యంలోగాని పత్రికలలోగాని అలాటిది కన్పించదు. "అపొస్తలులు, ప్రవక్తలు" పలికిన మాటలలోనే – క్రొత్త నిబంధనలో దాఖలు చేయబడిన మాటలలోనే అది కన్పిస్తుంది. పరిశుద్ధమైన దేవుని ఆలయ నిర్మాణానికి వారి మాటలే పునాదిగా ఉంటాయి.

## మూలరాయి

పరిశుద్ధమైన దేవుని ఆలయానికి పౌలు వర్ణించే రెండవ ముఖ్యాంశం: పునాది రాయి. "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియైయుండగా" కట్టబడిన దేవాలయమిది (2:20బి). రానున్న మెస్సీయాను గూర్చి యెషయాలో దేవుని వాక్యం యిలా దాఖలు చేయబడింది: "–సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది ..." (యెషయా 28:16).

కట్టడంలో మూలరాయి కీలకమైన రాయియై ఉంది. కట్టడమంతటిని అది ఏకంగా నిలుపుతుంది. మూలరాయి ఎలాటి ప్రాముఖ్యమైయుంటుందంటే: రాజు యొక్క పేరు దానిపై చెక్కడంవలన కట్టేవారు రాజును ఘనపరచుతారు. ఈ ప్రత్యేకమైన రాయి పునాది యొక్క స్థిరత్వాన్ని, సంపూర్ణ కట్టడం యొక్క శీలాన్ని తీర్మానిస్తుంది.

క్రీస్తుయేసు మూలరాయిగా – తన ప్రజలకు స్థిరత్వమునిచ్చు శక్తియైయున్నాడు. ఆయనతో బాంధవ్యం కలిగియుండడానికి వచ్చి మన జీవితాలు ఆయనతో వరుసలో నిలుపబడినవిగా చేసికొన్నట్టయితే, మనం ఏకంగా బంధింపబడినవారమై దేవుడు కోరిన పరిశుద్ధమైన దేవాలయంగా వృద్ధిపొందుతాం. విషాదకరంగా, ప్రభువైన యేసును అనుకరించడంలో మనం తప్పిపోతాం. తత్ ఫలితంగా, పరిశుద్ధ దేవాలయంగా కన్పించడంలో లోపం కలిగియుంటాం.

ఉదాహరణకు, "దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదు" (మత్తయి 19:6; మార్కు 10:9) అని ప్రభువైన యేసు చెప్పినా, వివాహ బంధం తెంపివేయబడడం క్రైస్తవుల మధ్య సర్వసాధారణమయ్యింది. ఈ విషయంలో, ప్రభువైన యేసుతో మనం లైనులో నిలబడలేకపోతున్నాం.

ఒక క్రైస్తవ యువకుడు క్రైస్తవేతరునితో దుష్ట కార్యాల్లో – పాలుపొందుతూ ఉండడం – క్రీస్తు ప్రభువుతో సహవాసం కలిగియున్నట్టు ఊహకు అతీతమైయుంటుంది. ఒక వ్యాపారి ఆదివారం ఆరాధనలో క్రీస్తు ప్రభువును గూర్చి పాడి, ఆయన త్యాగాన్ని, బలిని తలపోసి, సోమవారం తన వ్యాపారానికి అనుకూలంగా సత్యాన్ని వంచడం తగియుండదు. ప్రభువు యథార్థతను ఎదురు చూస్తున్న దాన్ని విడిచినప్పుడు మూలరాతితో మనకు ఉండవలసిన సన్నిహిత సంబంధాన్ని పోగొట్టుకుంటాం.

మన జీవితాలు ప్రభువైన యేసు యొక్క వరుసలో నిలవాలి, మన కార్యాలలో, ఆలోచనల్లో, మాటల్లో లేక స్వభావంలో మనం ఎక్కడ వరుసలో లేకుండ తప్పిపోతున్నామో మనలో ప్రతి ఒక్కరు సన్నిహితంగా చూడవలసి ఉంటుంది.

మన స్థానిక సంఘాలకు క్రీస్తు ప్రభువు మూలరాయిగా ఉన్నట్టుగా చూస్తూ కార్యకలాపాలను జరిగించాలి. సంఘ కుటుంబాలు ప్రభువైన యేసుతో మన దైనిక జీవితాల్లో కుటుంబ సభ్యులుగా మనం వరుసలో నిలవాలి, లేక మన జీవితాలను సరిచేసికోవాలి. ప్రభువైన యేసు మన జీవితాలకు ప్రధాన అక్కరయై ఉన్నట్టు చేసుకోవాలి – ఆయనను మహిమపరచాలి, ఘనపరచాలి. సువార్త ద్వారా యితరులను ఆయనతో సంబంధానికి తోడుకొని రావాలి. ఈ విధంగా సంఘం ఎక్కువ బలీయంగా రూపుదిద్ద బడడానికి వీలు కలుగుతుంది.

## కట్టడపు రాళ్లు

పరిశుద్ధ దేవాలయం యొక్క మూడవ ముఖ్యాంశం: కట్టడపు రాళ్లు. అవేవి? పౌలు వాటిని ఈ విధంగా గుర్తించాడు: "ఆయనలో మీరు కూడ **ఆత్మ**మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు" (2:22).

పౌలు ఎఫెసీయులకు వ్రాస్తున్నప్పుడు, యెరూషలేములో యూదుల దేవాలయం యింకను నిలిచేయుంది. అన్యజనులు ఆ దేవాలయంనుండి మినహాయించబడ్డారు. వారు దాని సమీపానికి రావచ్చునుగాని, అందులో ప్రవేశింప వీలులేదు. అట్టిది నేడు రష్మోర్ పర్వతాన్ని చూడబోయినట్టు ఉంటుంది. ఆ పర్వతంనుండి కొంతదూరంగా నిలిచి విహారయాత్రకు వచ్చినవారు దాని చెక్కడాలు వేదికమీద నిలిచి చూడవలసిందే. అన్యజనులు దేవాలయానికి కూడా అంతే దూరానికి రాగలరు. ఫలాని హద్దులు దాటి అన్యజనులు రాకూడదని వ్రాత గుర్తులు ప్రతి స్థలంలో నిలుపబడి ఉంటాయి.

క్రొత్త నిబంధనలో రూల్సు మారిపోయాయ్. ఏ ప్రత్యేకమైన భౌతిక కట్టడం దేవుని ఆలయంగా పని చేయదు. దేవుని ఆలయముండే పట్టణం అదేయన్నట్టు ఏ పట్టణం చెప్పుకొన వీలుండదు. "దేవుని ఆలయాన్ని నీవు చూడగోరితే ఫలాని చోటికి నీవు వెళ్లాలని" ప్రపంచ లేక దేశ పటాన్ని గాని లేక గ్లోబునుగాని తీసి చూపించనవసరం లేదు.

ఆలాటి దేవాలయం యికను ఉండనేరదు. క్రీస్తునందు దేవుడు మానవత్వపు నూతన జాతిని ఎలా సృజించాడో, ఆలాగే క్రీస్తునందు ఆయన నూతనమైన దేవాలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేశాడు. ఆ మహా ఘనమైన దేవాలయంలో క్రీస్తునందు ప్రతి వ్యక్తి సజీవమైన రాయిగా రూపొందుతాడు.

ఇటీవల వాషింగ్టన్ డి. సి. లో ఒక మహోత్సవం జరిగినట్టు టి. వి. ప్రచారంలో చూచాను. అది అమెరికా దేశానికి యివ్వబడిన అభినందన సంగీతం. ఆ T.V. ప్రచారంలో వాషింగ్టన్ మహా నగరంలో ఉన్న గొప్ప గొప్ప కట్టడాలు – వైట్ హౌస్, వాషింగ్టన్ జ్ఞాపకార్థ కట్టడం, జెఫర్సన్ మెమోరియల్, లింకన్ మెమోరియల్ వగైరాలను చూపారు.

ఆ మహా కట్టడాలన్నీ ఒకే విధంగా లేవు. ఘనతను, గౌరవాన్ని పురికొల్పేలా వాటి శిల్పకళ ఉట్టిపడుతుంది. లింకన్ మెమోరియల్‌లో మనం ఆటలాట ఊహించలేం. కొన్ని కార్యకలాపాలు ఆ భవనంలో జరుగ వీలుపడదు. ఎందుకంటే ఆ భవనాలు దేనికి ప్రాతినిధ్యమిస్తున్నాయో దానిని బట్టి అవి జరుగనేరవు.

స్థానిక సంఘం కూడి ఆరాధించడానికి నిర్మింపబడిన కట్టడం దేవాలయం కాదు. కాని సంఘం ఆరాధించడానికి కూడి వచ్చినప్పుడు, అక్కడ దేవాలయముంది. అది అక్కడ ఉంది, ఎందుకంటె దేవుని ప్రజలు అక్కడున్నారు. దేవుని ప్రజలే దేవుని ఆలయంగా కట్టబడుతున్నారు.

ఒక విషయం మాత్రం గుర్తుంచుకో. దేవుడు తన ఆలయాన్ని జతకూడేలా కేవలం విసరివేయలేదు. ఆయన తన కుమారుని లోకంలోనికి పంపాడు. ఆయన వచ్చి దాన్ని అమర్చి రూపుదిద్ది నిన్ను ఆ దేవాలయంలో భాగంగా ఉండేలా సిద్ధపరచుతాడు.

దేవాలయాన్ని చూడడానికి ఒకప్పుడు ప్రజలు యెరూషలేము వెళ్లుతూ ఉండేవారు. దేవుని ఘనపరచే ఆయన ఆలయాన్ని చూడ జనులు నేడు ఎక్కడికి వెళ్లతారు? వారు చూడగలిగిన ఒకే దేవాలయం క్రైస్తవులు మాత్రమే. వారే దేవుని ఆలయమైయున్నారు!

వారు చూచేదేమి? సంఘంగా దేవుని గూర్చి మనం తెలియజేసేదేమి? ఆయన ప్రేమను, ఆయన దయను, ఆయన ఆదరణను, ఆయన పరిశుద్ధతను, మనయందు వారు చూస్తున్నారా? దేవునికి ఏది ప్రాముఖ్యమైయుందో వారు దానిని మన ద్వారా చూడగలుగుతున్నారా?

జనులు దేవాలయాన్ని ఎదుర్కొన్నప్పుడు, ప్రజలు చూస్తున్నదేమి? క్రైస్తవులు నిర్మాణపు రాళ్లైయున్నారు. ఈ లోకంలో దేవునికి ఉన్న ఆలయంలో నీవు నేను భాగములైయున్నాం. అది ఏ రకమైన దేవాలయమైయుంది?

## ముగింపు

తన గమ్యాన్ని మరచినప్పుడు సింహపు రాజైన సింబా తన జీవితంలో ఒక భాగాన్ని గడిపివేసింది. తాను రాజైయుండ జన్మనెత్తిందన్న విషయం దానికి జ్ఞాపకం చేయబడవలసి వచ్చింది.

2:19-22లో, యింతకు పౌలు చెప్పేదేమంటే – "మీ గతి (గమ్యం) దేవుని ఆలయంగా ఉండడం. రాయి, అడుసు, కొయ్యతో నియమింపబడిన ఆలయాన్ని దేవుడు కోరడంలేదు. దేశపటంలో నీవు చూపించగల స్థలంలో తాను నివసించునట్లు దేవాలయాన్ని ఆయన కోరడం లేదు. ఆయన తన జనుల హృదయాల్లో నివసింపగోరుతున్నాడు. తాను నిజంగా ఎవరైయున్నది జనులు చూడాలని ఆయన కోరుకుంటున్నవాడైయున్నాడు."

తన ప్రజలయందు నివసింపగోరిన దేవుని లోకములోని జనులు చూడగలుగు తున్నారా? మా ప్రాంతంలోని స్థానిక సంఘమందు తగినంత మంచితనాన్ని ప్రజలు చూడగలుగు తున్నారా? దేవుని మహిమను వారు చూడగలిగేలా అది చేస్తుందా?

ఈ వారం నీ జీవితాన్ని వ్యత్యాసమైన వెలుగులో చూడు. నీవు కేవలం జీవనాన్ని సంపాదించుకొనడంలేదు, యింటి పనులు చేసికొనే వ్యక్తివలెనో, స్కూలుకు, షాపింగ్‌కు, ఆటకు, లేక వ్యాపారం చేసే వ్యక్తివలెనో నీవు లేవు. క్రీస్తుతో సంబంధం కలిగియుండేలా జనులను తెచ్చుటలో నీవు దేవునితో పని చేస్తున్నావు. ఈ వారంలో నీవు కలిసే ప్రతి వ్యక్తి, తన ఆలయంలో దేవుడు అమర్చగోరుతున్న వ్యక్తియై ఉన్నాడు. వారిలో ప్రతి

ఒక్కరికి ఆయన తన హృదయంలో ఒక స్థలాన్ని ఉంచుకొనియున్నాడు.

నీవు ఎవరివో మరచిపోవద్దు. దేవుని పరిశుద్ధమైన దేవాలయపు మహిమను జనులు ఎన్నడైనా చూడాలంటే – అది కేవలం నీయందును, నాయందునైయుండాలి.

---

## దేవుని ఆలయం

క్రైస్తవ మతానికి "ఆలయములుగా" కాలక్రమంలో పెద్ద పెద్ద సంఘ కట్టడాలు కథెడ్రల్స్ కట్టబడుతూ వచ్చాయి. ... యెరూషలేము దేవాలయం యూదా మతానికి ఆయువు పట్టుగా ఉన్నట్టు పౌలు చూచాడు. విగ్రహారాధనకు సంబంధించిన నిజ దేవుని ఎరుగని ప్రపంచంలో, ఎఫెసీయులు అర్తమిదేవికి (డయానాకు) కట్టిన మహా ఘనమైన నేత్రాలను మిరుమిట్లుగొలిపే కట్టడాన్ని, గుడిని కూడా అతడెరుగు. గుడులను గూర్చి అతనికున్న గ్రహింపునుండియే ఎఫెసీ క్రైస్తవులకు పౌలు వ్రాశాడు.

ఎఫెసీ. 2:20–22లో, సంఘానికి పౌలు రూపకాలంకారాన్ని తీసుకున్నాడు. దేవుని మహిమకొరకు నిర్మింపబడిన పరిశుద్ధమైన దేవాలయంగా అతడు దానిని అభివర్ణించాడు. దాని పునాది దైవికమైన ప్రత్యక్షతయై ఉంది. దైవ సత్యాన్ని గూర్చిన స్థిరమైన ఆధారాన్ని అపొస్తలులును, ప్రవక్తలును సంఘానికి యిచ్చారు. సంఘం నిర్మింపబడిన మూలరాయి ప్రభువైన యేసుక్రీస్తు తప్ప వేరెవ్వరూ లేరు (ఎఫెసీ. 2:20; 1 కొరింథీ. 3:11లను పోల్చి చూడు).

ఈ పునాదిమీదనే కట్టడం కట్టబడింది. ప్రతి రాయి వేరైనదే, మరియు ప్రతి ఒక్కటియు అందులో అమర్చబడుతుంది. 1 పేతురు 2:5 ప్రకారం, వీరు "సజీవమైన రాళ్లు" వ్యక్తిగతంగా క్రైస్తవులు. "సజీవమైన రాళ్లు" ఆరాధనలో స్వరాలు విప్పి దేవుని స్తుతించుతూ ఉండగా – దేవాలయం ప్రతిధ్వనిస్తుంది.

*Living Words in Ephesians*నుండి సేకరించబడింది

Wayne Detzler